Digital, tmedia.net.in

# టీ-మీడియా

మెయిన్ ఎడిషన్

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 305
పేజీలు : 4
సోమవారం 08.06.2026

GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ


## ప్రభుత్వం కనీసం మూడు నెలలైనా నిలబడుతుందా?


- **డీఎంకే నాయకుడు ఎం.కె. స్టాలిన్**



**టి మీడియా, జూన్7 , ఢిల్లీ బ్యూరో :** తమిళనాడులోని టీవీకే ప్రభుత్వంపై డీఎంకే నేత ఎం.కే. స్టాలిన్? తీవ్ర విమర్శలు గుప్పించారు. నూతనంగా కొలువుదీరిన టీవీకే ప్రభుత్వం కనీసం మూడు నెలలైనా నిలబడుతుందా? అని ప్రశ్నించారు. ప్రస్తుత టీవీకే ప్రభుత్వం తీరుతెన్నుల గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదని అన్నారు. అయితే, టీవీకే ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు 6 నెలల పాటు విమర్శలకు దూరంగా ఉండాలని అనుకున్నామని, కానీ, రాష్ట్రంలో పరిస్థితులు దారుణంగా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. టీవీకే ప్రభుత్వం అస్పష్టమైన స్థితిలో నడుస్తోందని పేర్కొన్నారు.

## మెట్రోకు ఎందుకు
# అనుమతులు రావట్లే

- **కిషన్‌రెడ్డి చెప్పాలి : సీఎం రేవంత్‌రెడ్డి**



**టి మీడియా, జూన్ 7 , హైదరాబాద్ బ్యూరో :** మూసీ ప్రక్షాళనను ఎందుకు అడ్డుకుంటారో చూస్తానని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. 'మా మోదీ నదులను ప్రక్షాళన చేశార'ని బీజేపీ నేతలు గొప్పగా చెప్పుకొంటున్నారని, మూసీ ప్రక్షాళనను మాత్రం వ్యతిరేకిస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఉప్పల్? భగాయత్?లో పర్యటించిన సీఎం రేవంత్?రెడ్డి ఎంఎంసీతో పాటు పలు ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి బీజేపీపై పలు విమర్శలు గుప్పించారు. కేంద్రమంత్రిగా ఉన్న నేత మెట్రో విస్తరణను దిల్లీలో అడ్డుకుంటున్నారని రేవంత్ రెడ్డి మండిపడ్డారు.

### అనుమతి ఎందుకివ్వరో చూస్తాం

రాష్ట్రంలో సగం వడ్లు మాత్రమే కొంటామని కేంద్రం చెబుతోందని రేవంత్ రెడ్డి తెలిపారు. అన్ని రాష్ట్రాల్లో మొత్తం ధాన్యం కొని, తెలంగాణలో మాత్రం సగం కొంటున్నారని ఆక్షేపించారు. రాష్ట్రంలో మొత్తం ధాన్యం ఎందుకు కొనరో చూస్తామన్నారు. కిషన్?రెడ్డి బీజేపీలో ఉంటారని, ఇతర పార్టీకి సహకరిస్తారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. బీజేపీలో ఉండి కేటీఆర్?కు సహకరిస్తారని ఆ పార్టీ నేతలే చెబుతున్నారన్నారు. ఏ పార్టీలో ఉన్నా ప్రజలు కోసం పనిచేస్తానని, ఇతర పార్టీలకు పనిచేయనని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈనెల 15 తర్వాత తమ కార్యచరణ మారుతుందని తెలిపారు. మెట్రో విస్తరణకు ఎందుకు అనుమతి ఎందుకు ఇవ్వరో, ట్రిపుల్?ఆర్?కు నిధులు ఎందుకివ్వరో, మూసీ ప్రక్షాళనను ఎందుకు అడ్డుకుంటారో చూస్తామన్నారు. మంచి పనుల విషయంలో రాజకీయాలు చేయొద్దని రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. మల్కాజిగిరి నియోజకవర్గంలో పనులన్నింటినీ పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. రెండో విడతలో నాగోల్ నుంచి గౌరెల్లి వరకు మూసీ ప్రక్షాళన చేస్తామని వెల్లడించారు. మూసీ ప్రక్షాళన రెండో విడత కార్యాచరణ వెంటనే చేపట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు.



### పరిపాలన సౌలభ్యం కోసమే విభజన

పరిపాలన సౌలభ్యం కోసమే జీహెచ్?ఎంసీని మూడుగా విభజించామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రాజకీయ లబ్ధి కోసం విభజించామని కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఓఆర్?ఆర్? లోపలే దాదాపు 1.34 కోట్ల మంది ఉన్నారన్న సీఎం, అంతమంది జనాభాకు సదుపాయాలు కల్పించడమంటే ఆషామాషీ కాదన్నారు. ప్రజల సౌలభ్యం కోసమే ఉప్పల్?లో మున్సిపల్ కార్యాలయం ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఎంపీగా చేయలేని పనులన్నీ ఇప్పుడు సీఎంగా ఉండి చేసేందుకు సిద్ధమని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఎన్నికలప్పుడు మాత్రమే రాజకీయాలు చేయాలన్నారు. ఉప్పల్? ఎలివేటెడ్ కారిడార్?కు బండారు రాజిరెడ్డి పేరు పెట్టామని వివరంచారు. బండారు రాజిరెడ్డి విగ్రహం కూడా ఏర్పాటు చేద్దామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

### క్యూర్ యాప్ ఆవిష్కరణ

మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ భవన నిర్మాణం, ఉప్పల్‌లో 100 పడకల ఏరియా ఆస్పత్రి నిర్మాణం, ఏవోసీ సెంటర్ చుట్టూ ప్రత్యామ్నాయ రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేసిన సీఎం, క్యూర్-1 మొబైల్ యాప్‌ను ఆవిష్కరించారు. ఈ యాప్ ద్వారా ఆస్తి పన్ను, విద్యుత్, నీటి బిల్లులను చెల్లించే అవకాశం కల్పించారు

# ప్రభుత్వంలో త్వరలో... కీలక మార్పులు ..?

- **కేబినెట్ విస్తరణ, శాఖల పునర్విభజనచర్చ**

**టి మీడియా, జూన్7 , ఢిల్లీ బ్యూరో :**
కాంగ్రెస్ ప్రభుత్వంలో కీలక మార్పులు జరగబోతున్నాయా? రెండున్నరేళ్లుగా ఖాళీగా ఉన్న రెండు మంత్రి పదవుల భర్తీకి హైకమాండ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందా? కేబినెట్ విస్తరణతో పాటు శాఖల పునర్విభజన కూడా ఉండబోతుందా? స్పీకర్ మార్పు, డిప్యూటీ సీఎం పోస్టుపై కొత్త సమీకరణాలు తెరపైకి వస్తున్నాయా? కాంగ్రెస్ వర్గాల్లో ప్రస్తుతం ఈ అంశాలపై జోరుగా చర్చలు జరుగుతున్నాయి.రాష్ట్రంలో 2023 డిసెంబర్ 7న కాంగ్రెస్ ప్రభుత్వం పాలన మొదలుపెట్టింది. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డితో పాటు 11 మంది మంత్రులు ప్రమాణ స్వీకారం చేశారు. రాజ్యాంగం ప్రకారం రాష్ట్రంలో 18 మంది మంత్రులు ఉండేందుకు అవకాశం ఉంది. మంత్రివర్గంలో మిగిలిన బెర్తుల కోసం తీవ్ర పోటీ నెలకొంది. ఆశావహుల సంఖ్య ఎక్కువగా ఉండటం, సామాజిక సమీకరణాలు వంటి కారణాలతో విస్తరణ సాగుతూ వచ్చింది.

### ఇంకా రెండు పదవులు ఖాళీగానే

కాంగ్రెస్ సర్కార్ ఏర్పడిన ఏడాదిన్నర తర్వాత 2025 జూన్ 8న తొలిసారి మంత్రివర్గ విస్తరణ జరిగింది. గడ్డం వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, వాకిటి శ్రీహరి మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. దీంతో కేబినెట్ మంత్రుల సంఖ్య 15కు చేరింది. ఇదే సమయంలో డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్‌కు ఉప సభాపతి పదవి ఇవ్వాలని నిర్ణయించారు. కేబినెట్‌లో ఇంకా మూడు స్థానాలు ఖాళీగానే మిగిలాయి. జూబ్లీహిల్స్ ఉప



ఎన్నిక సమయంలో మహ్మద్ అజారుద్దీన్‌కు మంత్రివర్గంలో చోటు ఇచ్చారు. ప్రస్తుతం సీఎం సహా మొత్తం 16 మంది మంత్రులు ఉన్నారు. ఇంకా రెండు మంత్రి పదవులు ఖాళీగా ఉన్నాయి.

### భర్తీపై కాంగ్రెస్‌లో నడుస్తున్న చర్చ

మంత్రివర్గంలో మిగిలిన రెండు ఖాళీలపై కాంగ్రెస్‌లో ఇప్పుడు తీవ్ర చర్చ నడుస్తోంది. బీసీలకు మరింత ప్రాతినిథ్యం కల్పించాలనే డిమాండ్ క్రమంగా పెరుగుతోంది. రాష్ట్ర జనాభాలో బీసీలు అధిక సంఖ్యలో ఉన్నప్పటికీ కేబినెట్‌లో ప్రాతినిథ్యం తక్కువగా ఉందనే భావన కాంగ్రెస్ వర్గాల్లో నెలకొంది. బీసీలకు మంత్రి పదవి కేటాయిస్తే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముందు వరుసలో ఉన్నట్లు సమాచారం. మున్నూరు కాపు సామాజిక వర్గానికి ప్రాతినిథ్యం కల్పించే కోణంలో ఆయన పేరును పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. లంబాడీ సమాజానికి అవకాశం ఇవ్వాలనే డిమాండ్లూ ఉన్నాయి. హైకమాండ్ గ్రీన్ సిగ్నల్ ఇస్తే రెండు మంత్రి పదవులు భర్తీ కానున్నాయి.

### శాఖల పునర్ వ్యవస్థీకరణకు అవకాశం

మంత్రి పదవుల భర్తీతో పాటు శాఖల పునర్? వ్యవస్థీకరణ కూడా జరిగే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. మంత్రుల పనితీరుపై మదింపు జరుగుతోంది. కొందరి శాఖల్లో మార్పులు ఉండవచ్చని సమాచారం. ఎవరి శాఖలు మారుతాయి? ఎవరికి అదనపు బాధ్యతలు వస్తాయనే అంశాలపై ఉత్కంఠ నెలకొంది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను స్పీకర్‌గా పంపిస్తారనే ప్రచారం ఇటీవల విస్తృతంగా జరిగింది. ఈ అంశంపై కాంగ్రెస్ అధిష్ఠానం ఇంకా ఎలాంటి సంకేతాలు ఇవ్వలేదు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్? కుమార్ గౌడ్‌కు మంత్రి పదవి లేదా డిప్యూటీ సీఎం పదవి దక్కుతుందన్న ప్రచారం కూడా జోరుగా కొనసాగుతోంది. అయితే సీఎం రేవంత్ రెడ్డి మాత్రం మహేశ్ కుమార్ పీసీసీ అధ్యక్షుడిగానే 2029 ఎన్నికల్లో పోటీ చేస్తామని పదే పదే చెబుతున్నారు. మంత్రివర్గ విస్తరణ, శాఖల మార్పులపై అధిష్ఠానం అతి త్వరలోనే దృష్టి పెడుతుందని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి.










# సికింద్రాబాద్ కిమ్స్ ఆస్పత్రి రికార్డు

- **10 వేలకు పైగా బ్రెయిన్ ట్యూమర్ సర్జరీలు**

**టి మీడియా, జూన్ 7 , హైదరాబాద్ బ్యూరో :**

కిమ్స్ హాస్పిటల్స్ సికింద్రాబాద్ మరో ప్రతిష్ఠాత్మక మైలురాయిని అధిగమించింది. 10వేలకు పైగా బ్రెయిన్ ట్యూమర్ సర్జరీలను విజయవంతంగా చేశామని వెల్లడించింది. అంతర్జాతీయ బ్రెయిన్ ట్యూమర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని రోబోటిక్ డిజిట్ మైక్రోస్కోప్?ను కిమ్స్ గ్రూఫ్ ఆఫ్ హాస్పిటల్స్ సీఎండి డా.భాస్కర్ రావు ఆవిష్కంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో అందుబాటులోకి వస్తున్న ఆధునిక పరికరాలతో శస్త్రచికిత్సలు చేయడం సులభతరమవుతుందన్నారు. రోగులు కూడా త్వరగా కోలుకుంటున్నారని చెప్పారు. టెక్నాలజీలో వేగం రోగులకు సౌకర్యంగా మారుతుందన్నారు. రోబోటిక్ డిజిటల్ మైక్రోస్కోప్ ద్వారా మెదడులోని, వెన్నుముకల్లోని సమస్యలకు పూర్తిగా చెక్ పెట్టవచ్చన్నారు.

**బ్రెయిన్ మీద తీవ్ర ప్రభావం**

ఈ కాలంలో ప్రధానంగా యువత స్మార్ట్ లైఫ్?కి అలవాటు పడ్డారని కిమ్స్ గ్రూఫ్ ఆఫ్ హాస్పిటల్స్ సీఎండి డా.భాస్కర్ రావు అన్నారు. దీంతో శారీరక శ్రమ కరవైందని చెప్పారు. గంటల తరబడి ఫోన్లు, టీవీలు, ల్యాప్?టాప్?లు వాడుతున్నారని తెలిపారు. సమయపాలన లేకుండా పనులు చేయడం, హియర్ ఫోన్లు పెట్టుకొని పెద్ద శబ్దాలతో పాటలు వినడం లాంటివి చేస్తున్నారన్నారు. ఇవీ బ్రెయిన్ మీద తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఇక బ్రెయిన్ కోసం కిమ్స్ హాస్పిటల్స్ సికింద్రాబాద్?లో గామా నైఫ్ రేడియో సర్జరీ వంటి ఆధునిక సాంకేతికత అందుబాటులో ఉందని వెల్లడించారు. ప్రారంభ దశలోనే గుర్తించి విజయవంతంగా చికిత్స చేయడం సాధ్యమవుతోందని చెప్పారు. ఇప్పటి వరకు పదివేలకు పైగా బ్రెయిన్ ట్యూమర్లకు విజయవంతంగా చికిత్స అందించామని వెల్లడించారు.

**తలనొప్పిపై చిన్న చూపు వద్దు**

మారుతున్న జీవనశైలిలో భాగంగా అనేక రకమైన వ్యాధులు ప్రజల్ని ఇబ్బందులకు గురిచేస్తున్నాయని సీనియర్ కన్సల్టెంట్ న్యూరోసర్జన్ డా. మానస్ పాణిగ్రాహి పేర్కొన్నారు. మనకు తరచుగా తలనొప్పి వస్తుంటే సాధారణమేగా అని మనం వదిలేస్తామని అన్నారు. కానీ అదే బ్రెయిన్ ట్యూమర్?గా మారి మెదడులో కణితిలు ఏర్పడి, ప్రాణాపాయ స్థితిలో తీసుకువెళ్లే ప్రమాదం ఉందని హెచ్చరించారు. గతంతో పోలిస్తే వయసుతో సంబంధం లేకుండా ఈ ట్యూమర్లు ఇప్పుడు వస్తున్నాయని వెల్లడించారు. వేకువ జామున, ఉదయం లేవగానే తీవ్రమైన తలనొప్పి ఉంటే నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని సూచించారు. తమ పదివేలకు పైగా శస్త్రచికిత్సల్లో దాదాపు 10 శాతానికి పైగా పిల్లలలో చేశామన్నారు.

**సమర్థవంతంగా తీర్చగలదు**

ఈ రోబోటిక్ డిజిటల్ మైక్రోస్కోప్ ద్వారా న్యూరోసర్జరీలో మెదడు, వెన్నుపాము, నరాల నిర్మాణాలు అత్యంత సూక్ష్మంగా, సున్నితంగా ఉంటాయని ఆయన పేర్కొన్నారు. శస్త్రచికిత్స సమయంలో అత్యంత స్పష్టమైన దృశ్యం, కచ్చితత్వం అవసరమన్నారు. 'రోబోటిక్ డిజిటల్ మైక్రోస్కోప్' ఈ అవసరాన్ని సమర్థవంతంగా తీర్చగలదని వివరించారు. మెదడు కణితులను తొలగించే సమయంలో సాధారణ మెదడు కణజాలం, కణితి మధ్య తేడాను స్పష్టంగా గుర్తించడంలో ఇది సహాయపడుతుందన్నారు. ఆరోగ్యకరమైన కణజాలానికి నష్టం తగ్గిస్తూ ట్యూమర్‌ను పూర్తిగా తొలగించే అవకాశాన్ని




పెంచుతుందన్నారు. డిస్క్ సమస్యలు, స్పైనల్ ట్యూమర్లు, నరాల ఒత్తిడికి సంబంధించిన శస్త్రచికిత్సల్లో నరాల రక్షణకు సహాయపడుతుందని పేర్కొన్నారు. మెదడులో ఏర్పడే కణితులను గుర్తించడం ఆలస్యం కావడం వల్ల చాలా ప్రమాదకరంగా మారిందన్నారు. సాధారణ హెల్త్ చెకప్?లు, ఇన్సురెన్స్?లలో గుండె సంబంధిత పరీక్షలు ఉన్నాయన్నారు. కానీ, బ్రెయిన్?కి సంబంధించిన స్కాన్లు చేయడం లేదని స్పష్టం చేశారు. బ్రెయిన్ స్కాన్లు కూడా ఆ చెకప్?లో చేర్చించాల్సిన ఆవశ్యకత ఎంతైన ఉందన్నారు. మనం ఎంత ముందుగా వాటిని గుర్తిస్తే త్వరగా చికిత్స చేసి ప్రాణాలు కాపాడగలుగుతామని వెల్లడించారు.

**అన్ని వయసుల వారిపై ప్రభావం**

చాలామంది బ్రెయిన్ ట్యూమర్ అనేది వృద్ధులకు మాత్రమే వస్తుందని భావిస్తారని న్యూరోసర్జన్ శ్వేత అన్నారు. కానీ ఇది ఏ వయసులోనైనా రావచ్చని స్పష్టం చేశారు. చిన్న పిల్లల నుంచి వృద్ధుల వరకు అందరూ ప్రభావితమయ్యే అవకాశం ఉందన్నారు. పిల్లల్లో కనిపించే సాధారణ క్యాన్సర్లలో బ్రెయిన్ ట్యూమర్లు కూడా ఒకటని పేర్కొన్నారు. యువతలో, మధ్యవయస్కుల్లోనూ ఈ వ్యాధి నమోదవుతోందని చెప్పారు. బ్రెయిన్ ట్యూమర్ లక్షణాలు ట్యూమర్ ఉన్న ప్రాంతం, పరిమాణాన్ని బట్టి మారుతుంటాయన్నారు.

**వ్యాధి లక్షణాలివే**

రోజురోజుకు తీవ్రత పెరుగుతున్న తలనొప్పి ప్రధాన లక్షణమని న్యూరోసర్జన్ శ్వేత అన్నారు. ముఖ్యంగా ఉదయం వేళల్లో ఎక్కువగా తలనొప్పి ఉండటం, వాంతులు కావడం, చూపు మందగించడం, రెండు వస్తువులు కనిపించడం, మూర్ఛలు రావడం, చేతులు లేదా కాళ్లలో బలహీనత, మాట తడబడటం, జ్ఞాపకశక్తి తగ్గడం, వ్యక్తిత్వంలో మార్పులు వంటి లక్షణాలు కనిపించవచ్చు. ఈ సమస్యలు ఉన్నప్పుడు ఆలస్యం చేయకుండా న్యూరాలజిస్టు లేదా న్యూరోసర్జన్‌ను సంప్రదించడం అవసరమని పేర్కొన్నారు.

**ఈ జాగ్రత్తలు తీసుకుంటే సేఫ్?**

ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, ధూమపానం, మద్యపానానికి దూరంగా ఉండడం, అనవసర రేడియేషన్‌కు గురికాకుండా జాగ్రత్తపడడం మంచిదని నిపుణులు అంటున్నారు. ముఖ్యంగా దీర్ఘకాలిక తలనొప్పి లేదా నాడీ సంబంధిత లక్షణాలు కనిపిస్తే స్వయంగా మందులు వాడకుండా వైద్యులను సంప్రదించాలన్నారు. ప్రపంచ బ్రెయిన్ ట్యూమర్ దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ ఈ వ్యాధి గురించి అవగాహన పెంపొందించుకోవాలని తెలిపారు. తలనొప్పి, మూర్ఛలు, చూపు సమస్యలు వంటి లక్షణాలను సాధారణ సమస్యలుగా భావించి నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరీక్షలు చేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రారంభ దశలో గుర్తిస్తే చికిత్స ఫలితాలు మెరుగ్గా ఉంటాయన్నారు. సమయానికి నిర్ధారణ, సరైన చికిత్స, వైద్యుల సూచనలతో చాలా మంది రోగులు సాధారణ జీవితం గడపగలుగుతున్నారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో న్యూరోసర్జరీ విభాగం వైద్యులు డా.చంద్రశేఖర్ నాయుడు, డా.సుజిత్ కుమార్, డా.విజయంత్, డా.గోపాల్ కృష్ణ, డా.సీవీఎస్.ధాశరధి, న్యూరాలజీ విభాగం వైద్యులు, గతంలో బ్రెయిన్ ట్యూమర్లుకు చికిత్స చేయించుకున్న బాధితులు, చిన్నారులు పెద్ద ఎత్తున్నపాల్గొన్నారు. అంతేకాకుండా చిన్నారుల కోసం ప్రత్యేకంగా పెయింటింగ్ పోటీలను నిర్వహించారు. గెలిచిన వారికి బహుమతులు ప్రదానం చేశారు.

# రైతుల ఇబ్బందులు తొలగించే దిశగా చర్యలు

- **గాజులతండా--సీతారాంపురం**

**రహదారికి మరమ్మతులు**

**టీ మీడియా,జూన్07,సింగరేణి(కారేపల్లి):**



ఖమ్మం జిల్లా సింగరేణి మండలం భాగ్యనగర్ తండా గ్రామపంచాయతీ పరిధిలోని గాజులతండా--సీతారాంపురం రహదారి మరమ్మతు పనులను సర్పంచ్ బానోత్ హీరాలాల్ ఆధ్వర్యంలో ఆదివారం ప్రారంభించారు.గ్రామ ప్రజలు, రైతుల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు ఈ పనులు చేపట్టినట్లు సర్పంచ్ తెలిపారు.గత కొంతకాలంగా రహదారి ఇరువైపులా పిచ్చి మొక్కలు, సర్కార్ తుమ్మ చెట్లు విస్తారంగా పెరగడంతో వాహనదారులు,పాదచారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ముఖ్యంగా రైతులు ప్రతిరోజూ తమ వ్యవసాయ పొలాలకు వెళ్లేందుకు ఈ రహదారినే వినియోగిస్తుండటంతో రాకపోకలు ప్రమాదకరంగా మారాయి.అదనంగా రహదారిపై ఏర్పడిన గుంతల కారణంగా వాహనాల రాకపోకలకు ఆటంకం ఏర్పడుతోంది.ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని సర్పంచ్ బానోత్ హీరాలాల్ ప్రత్యేక చొరవ తీసుకుని జేసీబీ సహాయంతో రహదారి ఇరువైపులా పెరిగిన ముళ్లపొదలు,చెట్లను తొలగించారు.అలాగే రహదారిపై ఉన్న గుంతలను మట్టితో పూడ్చి వాహనాల రాకపోకలకు అనుకూలంగా తీర్చిదిద్దే పనులను ప్రారంభించారు.గ్రామ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే తమ లక్ష్యమని,రానున్న రోజుల్లో గ్రామంలోని ఇతర రహదారులను కూడా అభివృద్ధి చేస్తామని సర్పంచ్ తెలిపారు.ఈ చర్యతో రైతులు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తూ సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుగులోత్ బీముడు,మాజీ ఎంపీటీసీ బానోత్ రాంచందర్, గుగులోత్ ఈశ్వర్,పంచాయతీ సిబ్బంది హేంచంద్ తదితరులు పాల్గొన్నారు.

# గంగాదేవి గుట్టపై మట్టి మాఫియా పంజా..!

- **గోదాం పేరుతో గుట్టను గుంజేస్తున్న కాంట్రాక్టర్ --**
- **తిరగబడ్డ గ్రామస్థులు**
- **అధికారుల మౌనం వెనుక మర్మమేంటి..?**
- **పోరాటానికి సిద్ధమంటున్న ప్రజలు**

**టీ మీడియా,జూన్07,సింగరేణి(కారేపల్లి):**

ఖమ్మం జిల్లా సింగరేణి మండలం గుట్టకిందిగుంపు గ్రామపంచాయతీ పరిధిలోని గంగాదేవి గుట్టను గోదాం నిర్మాణం పేరుతో అక్రమంగా త్రవ్వి మట్టిని విక్రయిస్తున్నారని గ్రామస్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రకృతి అందాలకు నిలువెత్తు నిదర్శనంగా ఉన్న గంగాదేవి గుట్టను కొందరు స్వార్థ ప్రయోజనాల కోసం ధ్వంసం చేస్తున్నారని మండిపడ్డారు.ఎటువంటి అనుమతులు లేకుండానే పట్టపగలు భారీ యంత్రాలతో గుట్టను త్రవ్వి మట్టిని తరలిస్తూ వ్యాపారం చేస్తున్నారని ఆరోపించారు.ఈ అక్రమ మట్టి దందా జరుగుతున్నా సంబంధిత అధికారులు చూసీ చూడనట్లు



వ్యవహరించడం అనుమానాలకు తావిస్తోందని విమర్శించారు."గంగాదేవి గుట్ట మా గ్రామ ఆస్తి.. మా భావోద్వేగాలకు ప్రతీక. దాన్ని నాశనం చేస్తే ఊరుకోం"అంటూ గ్రామస్థులు హెచ్చరించారు.వెంటనే అధికారులు జోక్యం చేసుకుని అక్రమ మట్టి తవ్వకాలను నిలిపివేయాలని,బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అక్రమ మట్టి తవ్వకాలు కొనసాగితే తహసీల్దార్ కార్యాలయం ఎదుట భారీ బైఠాయింపు నిర్వహించి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని గ్రామ ప్రజలు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో గుట్టకిందిగుంపు గ్రామానికి చెందిన పలువురు గ్రామస్థులు పాల్గొని తమ నిరసనను వ్యక్తం చేశారు.



## జె.ఎస్.ఆర్ ఫౌండేషన్ ఆర్థిక సహాయం

**టీ మీడియా, జూన్ 7, వనపర్తి బ్యూరో :**



కొత్తకోట పట్టణం 15 వ వార్డుకు చెందిన జె.మనెమ్మ(45) అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న "జె. ఎస్.రాములు ఫౌండేషన్" స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి, పూలమాలతో నివాళులర్పించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం అంత్యక్రియల నిమిత్తం నాలుగు వేల రూపాయలు (4000/-) ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జెఎస్ఆర్ ఫౌండేషన్ నిర్వాహకులు, ఉపాధ్యాయులు జే.భక్తరాజు, జే.అమృత రాజు,మహిమ రాజు,సతీష్ రాజు,శ్యాం కుమార్,కర్ణ కుమార్, మరియు హెబ్రోన్ చర్చ్ పాస్టర్ ఇమ్మానియేల్ ,పి.శేఖర్ ,మాజీ వార్డు సభ్యులు సుభాష్ , ఎన్.ప్రదీప్ కుమార్, జేఏసీ నాయకులు కిరణ్ , ప్రసాద్,మేస్త్రి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్లే వే స్కూల్‌ను ప్రారంభించిన చైర్మన్

**టీ మీడియా, జూన్ 7, పెబ్బేరు:**




పెబ్బేరు పట్టణంలో చిన్నారి బాలబాలికలకు నాణ్యమైన ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యను అందించేందుకు క్రేజీ కిడ్స్ ప్లే వే స్కూల్ ఎంతగానో దోహదపడుతుందని పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ అన్నారు ఆదివారం పెబ్బేరు పట్టణ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన క్రేజీ కిడ్స్ ప్లే వే స్కూల్‌ను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ప్రమోదిని మార్కెట్ వైస్ చైర్మన్ విజయ వర్ధన్ రెడ్డి, కౌన్సిలర్ దాసరి జములమ్మ మార్కెట్ డైరెక్టర్ రామన్ గౌడ్ శేరుపల్లి సర్పంచ్ వెంకటయ్య యాదవ్ నాయకులు రణధీర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ కమిటీల పునర్వ్యవస్థీకరణ

**టీ మీడియా, జూన్ 7 ముదిగొండ :**



తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుల సూచనలతో ప్రస్తుతం ఉన్న యూత్ కాంగ్రెస్ కమిటీలను రద్దు చేసి, కొత్త కమిటీలను పునర్వ్యవస్థీకరించే ప్రక్రియ రేపటి నుండి చేపడుతున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు దొంతగాని నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ త్వరలోనే ముదిగొండ మండల యూత్ కాంగ్రెస్ నూతన కమిటీని ప్రకటించనున్నట్లు వెల్లడించారు. పార్టీ బలోపేతం, యువతకు మరింత ప్రాధాన్యత కల్పించడం, గ్రామ స్థాయి నుంచి పార్టీ కార్యకలాపాలను విస్తరించడం లక్ష్యంగా కొత్త కమిటీల ఏర్పాటు జరుగుతుందని పేర్కొన్నారు. నూతన కమిటీల ఏర్పాటుకు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు యువత ముందుండి పనిచేయాలని పిలుపునిచ్చారు.

## కేపీహెచ్‌బీ పరిధిలో పబ్బులపై పోలీసుల దాడులు

- **పోలీసుల అదుపులో 9 మంది**

**టి మీడియా, జూన్ 7 , హైదరాబాద్ బ్యూరో :**



కేపీహెచ్?బీ ఠాణా పరిధిలోని ఓ పబ్?లో కూకట్?పల్లి డీసీపీ ఆధ్వర్యంలో పోలీసులు అర్ధరాత్రి సోదాలను నిర్వహించారు. నిర్ణీత సమయం దాటిన తర్వాత కూడా కింగ్స్ అండ్ క్వీన్స్ పబ్బు నిర్వహిస్తున్నట్లుగా గుర్తించారు. నిర్వాహకులపై చర్యలు చేపట్టారు. అక్కడ ఉన్న 9 మందిని అదుపులోకి తీసుకున్న పోలీసులు వారిపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిబంధనలను అతిక్రమించే వారిపై కఠిన చర్యలు ఉంటాయని డీసీపీ హెచ్చరించారు.

## మృతుడి కుటుంబానికి సాయం

**టీ మీడియా, జూన్ 7 ,పెబ్బేరు:**



పెబ్బేరు పట్టణంలోని 12వ వార్డుకు చెందిన జంగం శ్రీనివాసులు అనారోగ్యంతో మరణించారు వాళ్ళ కుటుంబ సభ్యుల ఆర్థిక పరిస్థితులను గమనించిన 12వ వార్డ్ కౌన్సిలర్ సౌజన్య దిలీప్ కుమార్ రెడ్డి మృతుడి దహన సంస్కార ఖర్చుల నిమిత్తం వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు బజార్ బాలకృష్ణ సురేష్ శ్రీను వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలకు నిలయంగా యాదగిరి క్షేత్రం

- **తరచూ వెలుగు చూస్తున్న వివాదాలు!**

**టి మీడియా, జూన్ 7 , యాదగిరి :**



యాదగిరి లక్ష్మీనరసింహ స్వామి క్షేత్ర పరిపాలనపై సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతోంది. ఆలయ పరిధిలో తరచుగా చోరీలు, పాలనా సిబ్బంది అవినీతికి పాల్పడుతున్నారన్న ఆరోపణలూ వినిపిస్తున్నాయి. దేవాలయ వ్యవహారంలో రాజకీయ నాయకులు జోక్యం చేసుకుంటున్నారు. దీంతో పాటు వర్తక సంఘాలు, ఆలయ పరిరక్షణ కమిటీకి మధ్య విభేదాలు తెలెత్తడం వంటి వివాదాలతో యాదగిరి క్షేత్రానికి సంబంధించిన సమస్యలు నిత్యం వెలుగులోకి వస్తున్నాయి. దేవాలయ పరిపాలనా బాధ్యతలు నిర్వర్తించడానికి ఈవోలుగా ఐఏఎస్ అధికారులను నియమిస్తున్నప్పటికీ ఉద్యోగ విరమణ రీత్యా తరచూ మారుతూనే ఉన్నారు. ప్రస్తుతం ఈవోగా విధులు నిర్వహిస్తున్న అధికారి కూడా ఈ నెలాఖరులో పదవీ విరమణ చేయనున్నారు.

**పాలక మండలి ప్రస్తావనే లేదు**

ఆలయ పర్యవేక్షణ, పరిరక్షణ సజావుగా సాగేందుకు పాలక మండలిని నియమించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. కానీ, దీనికి సంబంధించి ఇంతవరకు ఎటువంటి చర్యలూ చేపట్టలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి సీఎం రేవంత్?రెడ్డి నాలుగు సార్లు క్షేత్రాన్ని దర్శించుకున్నారు. ఆలయ అభివృద్ధికి సంబంధించి పలు కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. కానీ, ఎప్పుడూ పాలక మండలి ఊసు ఎత్తకపోవడం గమనార్హం.

**త్వరితగతిన వసతులు కల్పించవచ్చు**

యాదగిరి క్షేత్రానికి గతంలో ఉన్న పాలకమండలి 2007 నుంచి 2009 వరకు కొనసాగింది. రాష్ట్ర విభజన అనంతరం, దేవాలయ పునర్నిర్మాణం చేపట్టిన తర్వాత నేడో రేపో అంటూ ఆశలు రేపుతున్నారే తప్ప ఆ దిశగా అడుగులు పడటం లేదు. పదహారేళ్ల నుంచి దేవాలయానికి సంబంధించిన నిర్వహణ, ఇతర కైంకర్యాలు ఆలయ వంశపారంపర్య ధర్మకర్త ద్వారానే కొనసాగుతున్నాయి. పాలక మండలిని వీలైనంత త్వరగా నియమిస్తే నిధులు కేటాయించేందుకు, వసతులు కల్పించేందుకు సులభతరమవుతుంది. దీంతోపాటు యాదాద్రి టెంపుల్ డెవలప్?మెంట్ అథారిటీ (వైటీడీఏ) దగ్గర కాటేజీలు నిర్మించడానికి, భక్తులకు మెరుగైన సౌకర్యాలను వేగవంతంగా ఏర్పాటు చేసేందుకు వీలవుతుంది.ఆలయ పరిపాలనా వ్యవస్థ గాడితప్పుతున్నా లక్ష్మీ నరసింహ స్వామి వారిని సందర్శించే భక్తుల తాకిడి మాత్రం క్రమంగా పెరుగుతోంది. దేవాలయ ఆదాయ గణాంకాలను గమనిస్తే ఈ విషయం అవగతమవుతోంది. గతంలో నెలకు రూ.50 లక్షలుగా ఉన్న ఆదాయం నేడు రూ.3.18 కోట్ల వరకు చేరింది. దీని బట్టి భక్తుల సంఖ్య ఏ మేరకు పెరుగుతుందో అర్థం చేసుకోవచ్చు.

**స్వామి సన్నిధిలోనే తస్కరింపులు**

గతంలో క్షేత్రంలోని ప్రచార విభాగంలో ఉన్న డాలర్?ను విక్రయించే కేంద్రంలో రూ.10 లక్షలు విలువ చేసే డాలర్లు కనిపించకుండా పోయాయి. ప్రసాదాలు తయారు చేసే యూనిట్?లోనూ చింతబండు బస్తాలు, ఖరీదైన జీడిపప్పు బ్యాగులను దొంగిలించారు. ప్రత్యేక దర్శనానికి కేటాయించే టిక్కెట్ల వ్యవహారంలోనూ అవకవతవకలు వెలుగు చూశాయి. కొందరు ఆలయ సిబ్బంది వ్యక్తిగత వ్యవహారాలకు సంబంధించి ఆరోపణలు ఎదుర్కొన్న ఘటనలు ఉన్నాయి.

**పొరుగు సేవల ఉద్యోగుల ద్వారా**

యాదగిరి గుట్టలో తగినంత ఉద్యోగులు లేకపోవడం ప్రధాన సమస్యగా మారింది. అప్పుడెప్పుడో దశాబ్దాల కిందట 400 మంది అర్చకులు, ఉద్యోగులు, ఇతర సిబ్బంది విధులు నిర్వర్తించేవారు. ఇప్పటి వరకు అందులో 105 మంది వరకు పదవీ విరమణ చేశారు. దీంతో ప్రస్తుతం మిగిలిన 295 మంది ఉద్యోగులు మాత్రమే ఆలయ నిర్వహణ బాధ్యతల్లో కొనసాగుతున్నారు. అవసరం మేరకు మరో 100 మంది ఔట్? సోర్సింగ్? ద్వారా విధులు నిర్వహిస్తున్నారు.

# ఏడాది పొడవునా పంటలు

- **ఆదర్శంగా నిలుస్తున్న గిరిజన రైతులు**

**టి మీడియా, జూన్ 7 , అమరావతి బ్యూరో :**



జలమే జీవనాధారం. నీరు లేనిదే ఏ ప్రాణికీ మనుగడ లేదు. కానీ ఆ నీటికే ఇప్పుడు కటకట ఏర్పడుతోంది. భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయి. వేసవి రాగానే చేతిపంపులు మొరాయిస్తున్నాయి. చెరువుల్లో పూడిక పేరుకుపోయి చుక్క నీరు నిల్వ ఉండటం లేదు. రానున్నది ఎల్‌నినో కాలం. ఈ ప్రమాదాన్ని ముందుగానే పసిగట్టిన ప్రభుత్వం అప్రమత్తమైంది. ప్రతి నీటి బొట్టును ఒడిసిపట్టేందుకు 'జలధార' పేరిట భారీ కార్యాచరణకు శ్రీకారం చుట్టింది. చింతపల్లి ఏజెన్సీలో ఈ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ జల సంరక్షణ పనులు, గిరిజన రైతుల ఆదర్శ విధానాలకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.

**ఎల్‌నినో ముప్పు, వర్షాధారిత వ్యవసాయం**

గిరిజన ప్రాంతాల్లో వ్యవసాయం పూర్తిగా వర్షాలపైనే ఆధారపడి ఉంటుంది. తీవ్రమైన వర్షాభావ పరిస్థితులు వస్తే ముందుగా నష్టపోయేది గిరిజన రైతులే. ఈ ఏడాది వాతావరణం మరింత ప్రతికూలంగా మారనుందని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. ఎల్‌నినో, సూపర్ ఎల్‌నినో ప్రభావం తీవ్రంగా ఉంటుందని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. ఈ ఏడాది అదునులో వర్షాలు కురవకపోవచ్చని చెబుతున్నారు. దీంతో అధికార యంత్రాంగం ముందస్తుగా మేల్కొంది. రానున్న కష్టకాలాన్ని ఎదుర్కొనేందుకు రైతులను ఇప్పటినుంచే అప్రమత్తం చేస్తోంది.

**ఆదర్శంగా మన్యం రైతుల విధానాలు**

మైదాన ప్రాంతాల వ్యవసాయానికి, గిరిజన వ్యవసాయానికి చాలా తేడా ఉంటుంది. సాధారణంగా మైదానాల్లో తొలకరి పడ్డాకే సాగు పనులు మొదలుపెడతారు. కానీ గిరిజన రైతులు వేసవి వానలతోనే ముందస్తుగా వ్యవసాయానికి సమాయత్తం అవుతారు. దుక్కులు దున్నడం, వరినాట్లు వేయడం వంటి పనులు ప్రారంభిస్తారు. ముఖ్యంగా కొందరు గిరిజన రైతులు నీటి సంరక్షణలో అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. కొండల పైనుంచి వృధాగా పోయే వర్షపు నీటిని అద్భుతంగా సద్వినియోగం చేసుకుంటున్నారు. వాగులు, వంకల వద్ద రాతికట్లు నిర్మించి నీరు నేరుగా భూమిలోకి ఇంకేలా ఏర్పాట్లు చేస్తున్నారు. కొండ ప్రాంతాల నుంచి లోతట్టుకు వచ్చే వర్షపు నీటిని కాలువల ద్వారా పొలాలకు మళ్లిస్తున్నారు. ఉన్న ఆ కొద్దిపాటి నీటి వనరులతోనే ఏడాది పొడవునా పంటలు పండిస్తున్నారు. ఇప్పుడు ఇలాంటి ఆదర్శ రైతులను అధికారులు స్ఫూర్తిగా తీసుకుంటున్నారు. జలసంరక్షణపై మరింతమంది దృష్టి సారించే విధంగా చైతన్యపరుస్తున్నారు.

**జలధార' వంద రోజుల ప్రణాళిక**


నీటి కష్టాలను తీర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ప్రతి నీటి బొట్టునూ కాపాడుకోవాల్సిన అవసరాన్ని ప్రజలకు వివరిస్తోంది. ఇందుకోసం 'జలధార' పేరిట వంద రోజుల యాక్షన్ ప్లాన్ రూపొందించింది. చెరువులు, కాలువలు, చెక్‌డ్యాంలు, రిజర్వాయర్లకు కొత్త జీవం పోస్తున్నారు. వాటిలో దశాబ్దాలుగా పేరుకుపోయిన పూడికను పూర్తిగా తొలగిస్తున్నారు. ఈ అభివృద్ధి పనులను ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి అనుసంధానం చేసింది. దీనివల్ల నీటి నిల్వ సామర్థ్యం పెరగడంతో పాటు స్థానికులకు ఉపాధి దొరుకుతోంది.

## నేడు కూసుమంచిలో మంత్రి పొంగులేటి పర్యటన

**ఈ మీడియా, జూన్ 7 ,కూసుమంచి:**



ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సోమవారం కూసుమంచి మండలంలో పర్యటించనున్నట్లు మంత్రి క్యాంపు కార్యాలయం వెల్లడించింది. మండల కేంద్రం కూసుమంచి విద్యుత్ సబ్ స్టేషన్ ఆవరణములో నిర్మించిన విద్యుత్తు ఆదాయ కార్యాలయ భవనమును ఆయన సోమవారం సాయంత్రం 3.30 గంటలకు ప్రారంభిస్తారు.అంతకుముందు గం. 2.50 లకు రాజుపేట, గం. 3.10 లకు గట్టుసింగారం గ్రామాలలో పర్యటించి ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం ద్వారా పూర్తయిన గృహప్రవేశ కార్యక్రమాల్లో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పాల్గొంటారని, కావున కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కూసుమంచి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బజ్జూరి వెంకటరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ హాఫీజుద్దీన్ కోరారు.



## మున్సిపల్ వైస్ చైర్మన్ పరామర్శ

**టీ మీడియా, జూన్ 7, పెబ్బేరు :**

పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని రెండో వార్డ్ కి చెందిన గుర్రంగడ్డ అడ్డాకుల మన్యం స్వర్గస్తులైనారు బాధిత కుటుంబాన్ని మున్సిపల్ వైస్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గంధం సునీల్ కుమార్ ,గాడిముడి గణేష్ ఉత్తమకుమార్ అడ్డాకుల రాజు గాడిముడీ రాముడు వార్డు ప్రజలు పాల్గొన్నారు.



## ఇండియా కూటమి సమావేశం

**● ఎన్నికల తర్వాత తొలిసారి!**

**టి మీడియా, జూన్7 , ఢిల్లీ బ్యూరో :**

ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల తర్వాత తొలిసారి ప్రతిపక్ష ఇండి కూటమి సమావేశం సోమవారం దిల్లీలో జరగనుంది. కాన్స్టిట్యూషన్ క్లబ్‌లో జరిగే ఈ భేటీకి 'ఇండియా జన్ బంధన్' అని నామకరణం చేశారు. ఈ సమావేశానికి 23 రాజకీయ పార్టీలకు చెందిన నేతలు హాజరవుతున్నట్లు కాంగ్రెస్ తెలిపింది. ఈ మేరకు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ఓ పోస్టు పెట్టారు. ఇతర కారణాలతో కొన్ని పార్టీలు ఈ భేటికి రాలేకపోతున్నట్లు సమాచారం ఇచ్చాయని ఆయన తెలిపారు. ఈ సమావేశానికి హాజరుకానప్పటికీ కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జరిగే పోరాటానికి మద్దతు ఉంటుందని సందేశం పంపాయని జైరాం రమేశ్ చెప్పారు.

**''ఇండియా జన్ బంధన్' ఐక్యంగా ముందుకు సాగుతుంది'**

భారత్ లాగే 'ఇండియా జన్ బంధన్' కూడా తన వైవిధ్యాన్ని చాటుకుంటూ ఐక్యంగా ముందుకు సాగుతుందని జైరాం రమేష్ స్పష్టం చేశారు. 2029 సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని భవిష్యత్తు కార్యాచరణను రూపొందించడంపై ఇండి కూటమి సమావేశం కానుంది. జాతీయ సమస్యలపై కేంద్ర ప్రభుత్వాన్ని ఉమ్మడి వ్యూహాలతో ఎలా నిలదీయాలనే అంశంపై ఈ భేటీలో సుదీర్ఘంగా చర్చించనున్నారు. త్వరలో జరగబోయే పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై విస్తృతంగా చర్చలు జరిపే అవకాశం ఉంది. వేగంగా మారుతున్న రాజకీయ సమీకరణాల దృష్ట్యా విపక్ష పార్టీల మధ్య సమన్వయాన్ని మరింత పటిష్ఠం చేసేందుకు ఈ భేటీ కీలకం కానుంది.

**'లక్షలాది యువత ఆశలు, ఆకాంక్షలకు ద్రోహం చేస్తూ'**

అయితే, ఎక్స్? పోస్టులో జైరాం రమేశ్? ఇంకా కొన్ని విషయాలను పంచుకున్నారు. కోట్లాది మంది భారతీయుల ఓటు హక్కును కాలరాయడంతో పాటు రాజ్యాంగంపై దాడి, విపక్షాలను దర్యాప్తు బృందాలు లక్ష్యంగా చేసుకోవడం వంటి పరిణామాలను ఆయా పార్టీలు ఖండించాయని ఎక్స్ పోస్టులో రాసుకొచ్చారు. అలాగే, కోట్లాది మంది భారతీయుల జీవనోపాధిని తీవ్రంగా దెబ్బతీస్తూ, ఎడతెరిపి లేని ధరల పెరుగుదలతో కుటుంబ ఆర్థిక వ్యవస్థను విచ్ఛిన్నం చేస్తూ, లక్షలాది యువత ఆశలు, ఆకాంక్షలకు ద్రోహం చేస్తూ, పెట్టుబడుల వాతావరణాన్ని నీరుగారుస్తూ, తన విదేశాంగ విధానంతో జాతీయ ప్రయోజనాలను దెబ్బతీస్తున్న మోదీ ప్రభుత్వ విధానాలు, చర్యలకు పార్టీల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని తెలిపారు.

**భేటీకి హాజరుకాని డీఎంకే**

ఇక, ఈ భేటీ విషయానికొస్తే, వ్యక్తిగత కారణాల వల్ల కొన్ని పార్టీలు ఈ సమావేశానికి హాజరుకాలేక పోతున్నాయని జైరాం రమేశ్? పేర్కొన్నారు. ఇండి కూటమిలోని కొన్ని భాగస్వామ్య పక్షాల మధ్య సంబంధాలు ఉద్రిక్తంగా ఉన్న తరుణంలో ఈ సమావేశం జరుగుతోంది. తమిళనాడులో కాంగ్రెస్ 'ద్రోహం' చేసిందని ఆరోపిస్తూ డీఎంకే ఈ సమావేశానికి గైర్హాజరు కానుండగా, కేరళలో వామపక్షాలు బీజేపీతో కుమ్మక్కయ్యాయని కాంగ్రెస్ అగ్ర నాయకులు చేసిన ఆరోపణలపై సీపీఐ(ఎం) అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ కూటమికి ఆప్? బహిరంగంగానే దూరంగా ఉండగా, ఈ సమావేశాన్ని బహిష్కరించాలని డీఎంకే ఇదివరకే నిర్ణయం ప్రకటించింది.

**'ఈ భేటీ స్నేహపూర్వక వాతావరణంలో జరగబోతోంది'**

ఇక, దిల్లీ వేదికగా సోమవారం జరగనున్న ఇండి కూటమి సమావేశంపై సీపీఐ ప్రధాన కార్యదర్శి డి. రాజా స్పందించారు. చాలా కాలం తర్వాత ఇండి కూటమి అధికారిక సమావేశం జరగబోతోందని చెప్పారు. అయితే, దీని ఎజెండా ఏమిటి, సమావేశానికి ఎవరెవరు హాజరవుతారు అనే విషయాలపై స్పష్టత లేదని, కానీ చర్చించాల్సిన అంశాలు మాత్రం చాలా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. మరోవైపు, ఈ సమావేశం స్పష్టమైన సంకల్పంతో, స్నేహపూర్వక వాతావరణంలో జరగబోతోందని, అలాగే, ఇండి కూటమి ఐక్యంగా ఉందని తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ డెరెక్ ఓబ్రెయిన్ పేర్కొన్నారు.ఇదిలా ఉండగా, ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల తర్వాత అనేక రాష్ట్రాల్లో మారుతున్న రాజకీయ సమీకరణాల మధ్య, ప్రతిపక్ష పార్టీల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేసే ప్రయత్నంగా ఈ సమావేశం కనిపిస్తోంది. గతంలో కూడా పార్లమెంటు సమావేశాలకు ముందు సంప్రదింపుల కోసం ఇండి కూటమి నాయకత్వం సమావేశమయ్యేది. ఆ సమయంలో ప్రతిపక్ష పార్టీలు సభలో సమన్వయం, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉమ్మడిగా లేవనెత్తాల్సిన అంశాలపై చర్చించేవి.

## అమెరికాలో మేడ్చల్ జిల్లా యువకుడి హత్య

**● పిజ్జా డెలివరీ చేయడానికి వెళ్లగా కాల్పులు**

**టి మీడియా, జూన్ 7 , మేడ్చల్ :**



అవకాశాలు పుష్కలంగా ఉన్నచోట నైపుణ్యాలు కనబరిచి, జీవితాన్ని గొప్పగా తీర్చిదిద్దుకోవాలని తెలుగు రాష్ట్రాల నుంచి ఎందరో విద్యార్థులు అమెరికా, యూకే మొదలైన విదేశాలకు వెళుంటారు. అక్కడ విద్య కొనసాగిస్తూనే, అదనపు ఆదాయం కోసం పార్ట్? టైమ్? జాబ్?లు చేస్తూ చదువును కొనసాగిస్తుంటారు. అలా అమెరికాలో జాబ్? చేస్తున్న ఓ తెలంగాణ యువకుడు గుర్తు తెలియని దుండగులు జరిపిన కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయాడు.

తెలంగాణకు చెందిన యువకుడు అమెరికాలో దారుణ హత్యకు గురయ్యాడు. పిజ్జా డెలివరీ కోసం వెళ్లినప్పుడు దుండగులు కాల్పులు జరపడంతో తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా గుండ్లపోచంపల్లికి చెందిన కుంచ శ్రీనివాస్, నీలిమ దంపతుల కుమారుడు కుంచ అన్షుల్ 2023లో అమెరికా వెళ్లారు. కేడబ్ల్యూసీ కంపెనీలో జాబ్? చేస్తున్నారు. నార్త్ ఫిలడెల్ఫియాలో ఉంటున్నారు. అదనపు ఆదాయం కోసం వీకెండ్?లో పిజ్జా డెలివరీ బాయ్‌గా పని చేసేవారు.

ఎడ్గ్లీ స్ట్రీట్‌లోని రేమండ్ రోజెస్ హోమ్స్ ప్రాంగణంలో నిర్మానుష్యంగా ఉండే ఇంటికి శుక్రవారం రాత్రి మూడు పిజ్జాల డెలివరీ ఆర్డర్ వచ్చింది. అన్షుల్ డెలివరీ చేయడం కోసం రాత్రి 12.30 గంటల సమయంలో ఆ ఇంటికి వెళ్లారు. అన్షుల్ డెలివరీ చేయడం కోసం తన వాహనం దిగి, ఆర్డర్ వచ్చిన ఇంటి పరిసరాల్లోకి వెళ్లారు. కొద్ది సమయంలోనే మాస్కులు ధరించిన గుర్తు తెలియని వ్యక్తులు హఠాత్తుగా వచ్చి మూడు రౌండ్లు కాల్పులు జరిపారు. దీంతో అన్షుల్ తల వెనక భాగంలో బుల్లెట్ తగిలి గాయాలు కావడంతో తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే కుప్పకూలారు.

అక్కడి నుంచి వెళ్తున్న కొందరు అన్షుల్‌ను చూసి పోలీసులకు సమాచారం అందించారు. అన్షుల్ హత్యకు దారితీసిన కారణాలేమిటో తెలియ రాలేదని, ఘటనా స్థలంలో మూడు బుల్లెట్ షెల్స్ స్వాధీనం చేసుకున్నామని పోలీసులు తెలిపారు. తమ సోదరుడు అన్షుల్ మృతదేహం అమెరికా నుంచి భారత్?కు తీసుకువచ్చేలా ప్రభుత్వం చొరవ చూపించాలని అతడి సోదరి మీడియా ముందు విలపించారు. ప్రయోజకుడు అవుతాడనుకున్న కుమారుడు దుండగుల చేతుల్లో చనిపోవడంతో కుటుంబమంతా దుఃఖ సంద్రంలో మునిగిపోయింది.

## గంజాయి కేసులో చిక్కి సస్పెండైన కానిస్టేబుల్



**● గతంలో గంజాయి రవాణా చేస్తూ పట్టుబడిన వైనం**

**టి మీడియా, జూన్ 7 , హైదరాబాద్ బ్యూరో:** కేంద్ర ప్రభుత్వ ఉద్యోగం, గౌరవప్రదమైన వృత్తి, మంచి జీతం, చక్కని కుటుంబం, సొంతిల్లు కట్టుకొని హాయిగా జీవితం సాగుతుండగా అత్యాశ అతన్ని అడ్డదారులు తొక్కించింది. సులభంగా డబ్బు సంపాదించడం కోసం అక్రమమార్గాలు ఎంచుకున్నాడు. పోలీసులకు చిక్కి జైలుకెళ్లడంతో ప్రభుత్వ ఉద్యోగం చిక్కుల్లో పడింది. అయినా అతని బుద్ధి మారలేదు. మళ్లీ మళ్లీ అవే తప్పుడు పనులు చేస్తూ మళ్లీ పట్టుబడ్డాడు.చట్టానికి రక్షణగా నిలిచే పోలీసు ఉద్యోగం చేస్తున్నవారు పదిమందికి ఆదర్శంగా నిలవాలి. తప్పుడు పనులు చేసే వారి తాటతీసే ఖాకీలు ఎలాంటి తప్పులు చేయరు. ఇక గౌరవప్రదమైన సాయుధ బలగాల్లో పనిచేసే వారు మరింత క్రమశిక్షణతో ఉంటారు. కానీ జల్సాలకు అలవాటుపడి అప్పులు చేసిన ఓ సీఐఎస్?ఎఫ్ కానిస్టేబుల్ సులభంగా డబ్బులు సంపాదించేందుకు అక్రమమార్గం ఎంచుకున్నాడు. అప్పులు తీర్చేందుకు అడ్డదారులు తొక్కాడు. విలాసవంతమైన జీవితం కోసం మత్తుపదార్థాలు రవాణా చేస్తూ అడ్డంగా దొరికిపోయాడు.

**అదనపు ఆదాయం కోసం అడ్డదారులు తొక్కి**

ఏపీలోని అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం మోతుగూడెంకు చెందిన శివకృష్ణ 2009లో సీఐఎస్?ఎఫ్ కానిస్టేబుల్‌గా ఎంపికయ్యాడు. శిక్షణానంతరం కేరళలో ఉద్యోగంలో చేరాడు. అనంతరం డిప్యూటేషన్ ఎన్డీఆర్?ఎఫ్?లో విధులు నిర్వర్తిస్తున్నాడు. ప్రస్తుతం కేరళలోని త్రివేండ్రం జిల్లాలోని ఒట్టూర్‌లో సొంత ఇల్లు కట్టుకుని అక్కడే నివాసం ఉంటున్నాడు. అయితే జల్సాలతోపాటు సొంతిల్లు నిర్మాణం కోసం ఇష్టానుసారం అప్పులు చేశాడు. దాదాపు 40 లక్షలు బాకీలు పేరుకుపోవడంతో అదనపు ఆదాయం కోసం అడ్డదారులు తొక్కాడు.అల్లూరి సీతారామరాజు జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో గంజాయి సాగు, స్మగ్లింగ్ పై శివకృష్ణకు బాగా అవగాహన ఉండటంతో గంజాయి స్మగ్లింగ్ చేసి అక్రమంగా సంపాదించాలనుకున్నాడు. అందుకు తన కానిస్టేబుల్ ఉద్యోగాన్ని పావుగా వాడుకున్నాడు. సీలేరులో కిలో గంజాయి వెయ్యి, 1500 రూపాయలకు కొనుగోలు చేసి ఇతర రాష్ట్రాల్లోని ప్రధాన పెడ్లర్లకు కిలో 15 వేలు చొప్పున విక్రయిస్తుంటాడు. ఇలాగే గంజాయి రవాణా చేస్తూ గతేడాది భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పోలీసులకు చిక్కి అరెస్టయ్యాడు. ఖమ్మం జైలులో శిక్ష కూడా అనుభవించడంతో అధికారులు ఉద్యోగం నుంచి సస్పెండ్ చేశారు.

**జైలుకు వెళ్లి వచ్చినా బుద్ధి మారలే**

జైలుకు వెళ్లి వచ్చిన తర్వాత అయినా బుద్ధిగా ఉండకుండా ఇక ఏకంగా గంజాయి రవాణానే వృత్తిగా మార్చుకున్నాడు. మహారాష్ట్ర, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో గంజాయికి పెద్ద ఎత్తున డిమాండ్ ఉండటంతో నిత్యం సరకు చేరవేస్తున్నాడు. గంజాయి అక్రమ రవాణాతో నెలకు సుమారు 10 లక్షల వరకు సంపాదిస్తున్నాడు. పగటివేళ తనిఖీలు ఉంటాయనే ఉద్దేశంతో రాత్రిళు సొంతకారులో సరుకుతో బయల్దేరతాడు. టోల్ గేట్ల నుంచి ప్రయాణిస్తే అనుమానిస్తారనే ఉద్దేశంతో గ్రామాల మీదుగా రాకపోకలు సాగిస్తుంటాడు.

**పక్కా సమాచారంతో మాటువేసి పట్టుకుని**

పోలీస్ చెకోపోస్టుల వద్ద కారు ఆపితే తన కానిస్టేబుల్ ఐడీకార్డు చూపించి తప్పించుకునేవాడు. ఇటీవల అంబర్‌పేటలో గంజాయి స్వాధీనం చేసుకున్న పోలీసులు అక్కడ లభించిన సమాచారంతో రెండు నెలలు మాటువేసి ఎస్.ఆర్.నగర్‌లో గంజాయి డెలివరీకి వచ్చిన శివకృష్ణను పట్టుకున్నారు. నిందితుడి దగ్గర నుంచి 80 లక్షల విలువైన 158 కిలోల ఎండు గంజాయి స్వాధీనం చేసుకున్నారు. బంగారం లాంటి సీఐఎస్?ఎఫ్ కానిస్టేబుల్ ఉద్యోగం కాదనుకుని సులభంగా డబ్బులు సంపాదించాలనే అత్యాశతో అడ్డదారులు తొక్కి ఇప్పుడు శివకృష్ణ జైలుపాలయ్యాడు. తప్పు చేసిన వాడు ఎప్పటికీ తప్పించుకోలేడని చెప్పడానికి ఈ కేసు మంచి ఉదాహరణ.

## ఫ్యాక్టరీలో విష వాయువులు లీక్

**● నలుగురు కార్మికులు దుర్మరణం**



**టి మీడియా, జూన్ 7 , సూరత్ :** గుజరాత్ లోని ప్రముఖ ఇండస్ట్రియల్ సిటీ సూరత్ లో ఘోర విషాదం చోటుచేసుకుంది. ఓ జ్యూయెలరీ పరిశ్రమలో విషవాయువులు లీక్ అయ్యి ఒక సూపర్‌వైజర్ సహా నలుగురు కార్మికులు దుర్మరణం పాలయ్యారు. పోలీసుల కథనం ప్రకారం.. అశ్విని కుమార్ రోడ్డులోని జ్యూయెలరీ పరిశ్రమలో జ్యూయెలరీ తయారీ ప్రక్రియలో వెలువడే రసాయన వ్యర్థాలను సేకరించేందుకు ఓ ఈటీపీ సెప్టిక్ ట్యాంక్‌ను ఏర్పాటు చేశారు. ప్రతి 2 నెలలకు ఒకసారి ఈ ట్యాంక్‌ను శుభ్రం చేయాల్సి ఉంటుంది.ఎప్పటిలాగే ఇవాళ ఉదయం ఓ సూపర్‌వైజర్, ముగ్గురు కార్మికులతో కూడిన నలుగురు సభ్యుల బృందం ఆ ట్యాంక్‌ను క్లీన్ చేయడానికి వెళ్లింది. ట్యాంక్ క్లీన్ చేస్తున్న సమయంలో ఓ కార్మికుడు అకస్మాత్తుగా లోపలికి జారిపడిపోయాడు. అతనిని కాపాడే క్రమంలో మిగిలిన ముగ్గురు కూడా ఒకరి వెనుక ఒకరు ట్యాంక్ లోపలికి దిగారు. అయితే ట్యాంక్‌లో అప్పటికే పేరుకుపోయిన రసాయనాల వల్ల తీవ్రమైన విషవాయువులు వెలువడటంతో.. ఊపిరాడక నలుగురు అక్కడికక్కడే స్పృహతప్పి పడిపోయి ప్రాణాలు విడిచారు.సీసీటీవీ ఫుటేజీల పరిశీలించిన అనంతరం.. కార్మికులు సేఫ్టీ మాస్క్‌లు ధరించలేదని స్పష్టమైందని పోలీసులు తెలిపారు. రసాయన వ్యర్థాల వల్ల ఏర్పడిన పాయిజనస్ గ్యాస్ కారణంగానే వారు మరణించినట్లుగా భావిస్తున్నామని అన్నారు. పూర్తి వివరాలు పోస్ట్‌మార్టం నివేదిక వచ్చాకే తెలుస్తాయని పేర్కొన్నారు. ట్యాంక్ లోపలికి దిగే ముందు సూపర్‌వైజర్ అగ్నిమాపక సిబ్బందికి ఫోన్ చేసినప్పటికీ వారు వచ్చేలోపే వీరు లోపలికి దిగడంతో ఈ ప్రమాదం జరిగిందని తెలిపారు. ట్యాంక్ నుంచి నలుగురి మృతదేహాలను వెలికితీసి ఆసుపత్రికి తరలించారు.



## మెట్రోల ప్రయాణించిన డీకే శివకుమార్

**టి మీడియా, జూన్ 7 , కనకపుర :** కర్ణాటక ముఖ్యమంత్రి గా పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత డీకే శివకుమార్ తొలిసారిగా తన సొంత నియోజకవర్గమైన కనకపుర లో పర్యటించారు. సామాన్య ప్రయాణికులకు ఎలాంటి ట్రాఫిక్ సమస్యలు , ఇబ్బందులు తలెత్తకూడదనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి డీకే శివకుమార్ విధాన సౌధ మెట్రోస్టేషన్ నుంచి కనకపుర మెట్రోస్టేషన్ వరకు మెట్రో రైలులో ప్రయాణించారు.ఏ విధమైన హంగూ ఆర్భాటాలు లేకుండా ఒక సామాన్యుడిలా మెట్రో ఎక్కిన ముఖ్యమంత్రిని చూసి తోటి ప్రయాణికులు ఒక్కసారిగా ఆశ్చర్యానికి గురయ్యారు. ఈ ప్రయాణంలో భాగంగా ఆయన రైల్లోని ప్రయాణికులతో చాలా సాదాసీదాగా, సరదాగా ముచ్చటిస్తూ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. మెట్రో ప్రయాణం ముగిసిన తర్వాత కనకపుర స్టేషన్ వద్ద దిగి, అక్కడి నుంచి రోడ్డు మార్గంలో ముందుకు సాగారు. వినూత్నంగా ఆలోచించి ప్రజలకు ఇబ్బంది కలగకుండా మెట్రోను ఎంచుకున్న సీఎం డీకే శివకుమార్‌పై బెంగళూరు ప్రజల నుంచి ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

## చురుకుగా కదులుతున్న నైరుతి రుతుపవనాలు

### తెలంగాణలోకి ఆగమనం

**టి మీడియా, జూన్ 7 , హైదరాబాద్ బ్యూరో:**



భానుడిభగభగలతోఉక్కిరిబిక్కిరవుతున్న తెలంగాణను వరుణుడు కరుణించాడు. నైరుతి రుతుపవనాల రాకతో తెలంగాణ వ్యాప్తంగా పలుచోట్ల శనివారం వర్షం కురిసింది. దీంతో వాతావరణం పూర్తిగా మారిపోయింది. ఎండలతో హడలెత్తిన జనం ఒక్కసారిగా ఊపిరి పీల్చుకున్నారు. ఎండ తీవ్రత నుంచి ఉపశమనం లభించడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.నైరుతి రుతుపవనాలు శనివారం ఏపీని తాకాయి. అవి చురుకుగా కదులుతుండటంతో రుతు పవనాల ఆగమనానికి సూచనగా తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా తేలికపాటి నుంచి ఓ మోస్తరు వానలు పడుతున్నాయి. ఆదివారం లేదా సోమవారం నాటికి తెలంగాణ రాష్ట్రానికి రుతు పవనాలు తాకే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. సాధారణంగా జూన్ ఒకటి లేదా మొదటి వారంలో రుతు పవనాలు వస్తాయి. ఈ దఫా ఎల్‌నినోతో ఆలస్యం అవుతాయని, పదో తేదీ నాటికి గానీ వచ్చే అవకాశం లేదని తొలుత అంచనా వేశారు.

గంటకు 40-50 కి.మీ వేగంతో ఈదురుగాలులు

తాజాగా వాటి గమనంలో వేగం పెరిగింది. శనివారం అత్యధికంగా వికారాబాద్ జిల్లా తాండూరులో 5 సెం.మీ. వర్షం కురిసింది. రంగారెడ్డి జిల్లా మాడ్గులలో 4.4 నమోదు అయింది. మేడ్చల్-మల్కాజిగిరి, నల్గొండ తదితర జిల్లాల్లోనూ వానలు పడ్డాయి. హైదరాబాద్ వ్యాప్తంగా అనేక చోట్ల వర్షాలు కురిశాయి. అత్యధికంగా మియాపూర్‌లో 4.3 సెం.మీలు కురిసింది. తెలంగాణలో జూన్ పదో తేదీ వరకు అన్ని జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. ఉరుములు, మెరుపులు, గంటకు 40-50 కి.మీ వేగంతో ఈదురుగాలులు కూడా వీస్తాయని పేర్కొంది. ఈ మేరకు 'పసుపు' రంగు (5 సెం.మీలోపు) హెచ్చరికలు జారీ చేసింది.

3 నుంచి 4 డిగ్రీలు ఉష్ణోగ్రతలు తగ్గే అవకాశం

తెలంగాణలో శనివారం మధ్యాహ్నం వరకు ఎండ తీవ్రత కొనసాగింది. ఖమ్మంలో సాధారణం కన్నా 3.9 డిగ్రీల సెల్సియస్ పెరిగి 42.4 డిగ్రీలు నమోదు అయింది. హైదరాబాద్ నగరంలో 1.7 డిగ్రీలు అధికంగా 38.8 డిగ్రీలు ఉంది. వచ్చే 3 రోజుల్లో క్రమంగా ఉష్ణోగ్రతలు సాధారణం కన్నా 3 నుంచి 4 డిగ్రీలు తగ్గే అవకాశాలు ఉన్నట్లు వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు.

మియాపూర్‌లో 4.3 సెం.మీ. వర్షపాతం

హైదరాబాద్‌లో శనివారం సాయంత్రం పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వాన పడింది. సాయంత్రం 4 నుంచి 6 గంటల వరకు సుమారు 2 గంటల పాటూ వర్షం పడింది. అత్యధికంగా మియాపూర్‌లో 4.3 సెం.మీ. వర్షపాతం నమోదు అయింది. ఉప్పరపల్లి 190 పిల్లర్ దగ్గర, మాసాబ్‌ట్యాంక్ తదితర లోతట్టు ప్రాంతాల్లో వరదనీరు చేరింది. దీంతో రాకపోకలు నెమ్మదిగా సాగాయి.

విద్యుత్తు అంతరాయాలు

ఈదురుగాలులు, వర్షానికి చెట్ల కొమ్మలు విద్యుతు తీగలపై పడ్డాయి. దీంతో విద్యుతు సరఫరాకు అంతరాయం ఏర్పడింది. ఆసిఫ్‌నగర్, ఉప్పరపల్లిలో చెట్లు విరిగిపడటంతో విద్యుత్తు తీగలు తెగిపడ్డాయి. సిబ్బంది చెట్ల కొమ్మలను తొలగించి సరఫరా పునరుద్ధరణ చర్యలు చేపట్టారు. రాజేంద్రనగర్ జనచైతన్య కాలనీ, నార్సింగి, కొండాపూర్, మూసాపేట, కేపీహెచ్‌బీ కాలనీ ఫీడర్ పరిధిలో విద్యుత్తు తీగలపై చెట్ల కొమ్మలు పడటంతో సరఫరాలో సమస్యలు తలెత్తాయి. గాలులకు ఫ్లెక్సీలు విద్యుత్తు తీగలపై పడ్డాయి.




## లంచం ఇవ్వకుంటే నీ భార్యను అరెస్ట్ చేస్తాం..

### -సీఐ మహేందర్ కేసులో వెలుగులోకి కీలక విషయాలు

**టి మీడియా, జూన్ 7 , హైదరాబాద్ బ్యూరో** ఇటీవల ఏసీబీ అధికారుల దాడులు నిర్వహించగా బాధితుల నుంచి రూ.2 లక్షల డబ్బులు తీసుకుంటూ సీఐ మహేందర్ ఏసీబీకి చిక్కాడని సంగతి తెలిసిందే.. కాగా సీఐ మహేందర్ కేసులో కీలక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. సీఐ మహేందర్ లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ సంగతి తెలిసిందే. హైదరాబాద్ -- నాంపల్లిలోని సైబర్ క్రైమ్ బ్యూరోలో ఏసీబీ అధికారుల దాడులు నిర్వహించగా.. బాధితుల నుంచి రూ.2 లక్షల డబ్బులు తీసుకుంటూ సీఐ మహేందర్ ఏసీబీకి చిక్కాడు. కాగా సీఐ మహేందర్ కేసులో కీలక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. లంచం ఇవ్వకపోతే నీ భార్యను కూడా అరెస్ట్ చేస్తామని.. మా ఏసీపీ కూడా రూ.30 లక్షలు అడుగుతున్నాడని సీఐ మహేందర్ బాధితుడిని డిమాండ్ చేసినట్టు తేలింది.ఖమ్మం జిల్లాకు చెందిన ఓ వ్యక్తి వందల కోట్ల సైబర్ క్రైమ్ కేసులో అరెస్ట్ అయ్యి ఖమ్మం జైలులో ఉండగా.. సీఐ మహేందర్ మరో కేసులో పీటీ వారెంట్ తీసుకుని చంచల్ గూడ జైలుకు తరలించాడు. సీఐ మహేందర్ నిందితుడి తండ్రికి ఫోన్ చేసి, నీ కొడుకుని మరికొన్ని కేసుల్లో అరెస్ట్ చేయాల్సి వస్తుందని బెదిరించి రూ.2 లక్షలు వసూలు చేసినట్టు గుర్తించారు. అంతేకాదు నిందితుడు బెయిల్ మీద బయటికి వచ్చిన తర్వాత నీ భార్య ఫోన్ నుండి వేరే నిందితుడికి డబ్బు బదిలీ అయిందని, ఆమెను కూడా అరెస్టు చేయాల్సి ఉంటుందని రూ.7 లక్షలు ఇవ్వాలని సీఐ మహేందర్ బెదిరింపులకు పాల్పడినట్టు సమాచారం.

సీఐ మహేందర్ ఏసీపీ కూడా రూ.30 లక్షలు అడుగుతున్నాడని, తోటి సీఐ శ్రీను కూడా డబ్బులు అడుగుతున్నాడని తెలుపడంతో.. అప్పటికే తన భార్య 5 నెలల బాలింతగా ఉండడంతో నిందితుడు డబ్బులు ఇచ్చేందుకు అంగీకరించి సీఐ మహేందర్‌కు విడతల వారిగా రూ.3 లక్షలు చెల్లించినట్టు అధికారులు గుర్తించారు. ఈ క్రమంలో మరో రూ.4 లక్షలు కూడా ఇవ్వాలని సీఐ మహేందర్ తీవ్రంగా ఒత్తిడి చేయడంతో సదరు నిందితుడు ఏసీబీని ఆశ్రయించాడు. నిందితుడు చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన ఏసీబీ అధికారులు సీఐ మహేందర్‌ను అదుపులోకి తీసుకున్నారు

## తపాల శాఖలో... ఉత్తమ ప్రతిభ అవార్డు







**టీ మీడియా జూన్ 7 ఖమ్మం ::** ఉమ్మడి ఖమ్మం జిల్లా తపాల శాఖలో 2025 26 సంవత్సరంకు సంబంధించిన ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి అవార్డుల ప్రధానోత్సవం కార్యక్రమంలో మహిళా డిగ్రీ కళాశాల గాంధీ చౌక్ లో ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా హాజరైన హాజరైనటువంటి పోస్టల్ సూపర్డెంట్ శ వీరభద్ర స్వామి మాట్లాడుతూ గత సంవత్సరం ఇచ్చిన వార్షిక ప్రణాళికలో భాగంగా నిర్వహించిన లక్ష్యాలను చేరుటకు సహకరించిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేశారు తపాల జీవిత బీమా విభాగంలో 31.27 కోట్లు గ్రామీణ తపాలా జీవిత బీమా విభాగాల్లో 27 కోట్లు పాస్ పి ఎస్ బి ఏజెంట్ లో 22200సేకరించడం జరిగింది ఈ విధంగా ఈ సంవత్సరం కూడా తపాలా శాఖ ఇచ్చిన లక్ష్యాలను అధికమించాలని ఇప్పటినుండి కార్యాచరణ మొదలు పెట్టాలని తెలంగాణ సర్కిల్లో అగ్రగామిగా మన డివిజన్ ఉండే విధంగా ప్రయత్నం చేయాలని పిలుపునిచ్చారు ఐపిపిబి మేనేజర్ రాజేష్ మాట్లాడుతూ ఇప్పటివరకు ఈ డివిజన్లో 41 500 ఎకౌంట్లు ఓపెన్ చేశారని తెలిపారు ఈ గ్రూపు యాక్సిడెంట్ పాలసీ విభాగంలో ఒక కోటి 50 లక్షల ప్రీమియం వసూలు చేయడం జరిగిందని మన డివిజన్లో ఇప్పటివరకు సుమారుగా 6 కోట్ల రూపాయలు క్లైమ్ చెల్లించడం జరిగింది ఈ కార్యక్రమంలో పోస్టల్ డిపార్ట్మెంట్ సభ్యులు పాల్గొన్నారు